# కేసీఆర్ బీమాతో అందరికీ ధీమా

- బీఆర్ఎస్‌మి డ్జిల్ మండల కమిటీ
- మ్యానిఫెస్టోక రపత్రాలఆ విష్కరణ

మిడ్జిల్, అక్టోబర్ 25: సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టులోని కేసీఆర్ భీమా పథకం ప్రతి ఇంటికీ ధీమాగా మారబోతున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతిఒక్కరికీ తెలియజేయాలన్నారు. మహిళలకు నెలనెలకు రూ.3వేలు ఇవ్వడంతోపాటు, అన్నపూర్ణ పథకం కిందట రేషన్‌షాపు ద్వారా సన్నబియ్యం, మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడం, సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు ఎంతోమేలు చేస్తుందన్నారు. ఆసరా పింఛన్లు రానున్న ఐదేండ్లలో రూ.5వేలు, దివ్యాంగుల ఫింఛన్లు రూ.6 వేలకు పెంపు, వ్యవసాయనికి రైతుబంధు రూ.16వేలకు పెంపు, మహిళలకు గ్యాస్ సిలిండర్ రూ.400కు, ఆరోగ్యశ్రీ రూ.15లక్షల పెంపు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు, అగ్రవర్ణ పేదలకు రాష్ట్రంలో 119 రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి పథకాలతో అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనులను, సీఎం కేసీఆర్ 9 ఏండ్లలో ఎంతో అభివృద్ధి చేశారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వాలకు అండగా ఉండాలని కోరారు. సమావేశంలో పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులుగుప్తా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సత్యంగుప్తా, జగన్‌గౌడ్, నాగిరెడ్డి, శ్రీనివాసులు, యాదయ్య, శివప్రసాద్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.


మిడ్జిల్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## జడ్చర్లలో సాయుధ బలగాల కవాతు


జడ్చర్లలో కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

జడ్చర్లటౌన్, అక్టోబర్ 25: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల భద్రత ఉంటుందని సూచిస్తూ.. బుధవారం జడ్చర్లలో సాయుధ బలగాల కవాతు నిర్వహించారు. స్థానిక నిమ్మబావిగడ్డ ఎస్వీఎస్ దవాఖాన నుంచి పట్టణ ప్రధాన రహదారుల మీదుగా జడ్చర్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు సాయుధ బలగాల కవాతులో పాల్గొన్నారు. సాయుధ బలగాల కవాతును పట్టణవాసులు వీక్షిస్తూ ఫొటోలు తీశారు. కార్యక్రమంలో ఆర్ఐలు, జడ్చర్ల ఎస్సై చంద్రమోహన్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

బాలానగర్, అక్టోబర్ 25: మండలంలోని గుండేడ్‌లో బొడ్రాయి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పుణ్యావాహచనం, గణపతిపూజ, నవగ్రహపూజ నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే గణపతి హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ శంకర్, వార్డు మెంబర్లు నర్సింహులు, రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా తుల్జాభవానీ ఉత్సవాలు


తుల్జాభవానీ ఉత్సవాల్లో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

బాలానగర్, అక్టోబర్ 25: మండలంలోని ఊటుకుంటతండా పంచాయతీ పరిధిలోని డేగవత్‌తండాలో సర్పంచ్ లలిత, సింగిల్‌విండో డైరెక్టర్ మంజూనాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పురందాస్ నాయక్, అలాగే బోడగుట్టతండాలో సర్పంచ్ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని మంగళ, బుధవారం తుల్జాభవానీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులతో తండాల్లో ఊరేగింపు చేసి, తుల్జాభవానీ మాతకు నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలకు డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ అభిమాన్యురెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటాచారి ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, రైతు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సర్పంచ్ గోపినాయక్, మండల కోఆప్షన్ మెంబర్ జమీర్ పాషా, భాస్కర్‌నాయక్, బిచ్చునాయక్, వెంకటేశ్, గణేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

నవాబ్‌పేట, అక్టోబర్ 25: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఇందులో భాగంగానే జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నర్సింహులు అన్ని మండల కేంద్రంలో అన్ని గ్రామాల నాయకులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. లింగంపల్లి, దర్పల్లి, జంగమయ్యపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ శీనయ్య, సర్పంచులు పాండురంగారెడ్డి, వెంకటేశ్, నాయకులు జంగయ్య, తిరుపతయ్య, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.


లింగంపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

## పన్నెండు గ్యారెంటీలు ప్రజలకు చెప్పాలి

రాజాపూర్, అక్టోబర్ 25: పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అందించే పన్నెండు గ్యారెంటీలు ప్రజలుకు వివారించాలని మాజీ సంగీత నాటక అకాడమి చైర్మన్ శివకుమార్, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందించే పన్నెండు గ్యారెంటీల మ్యానిఫెస్టో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల నాయకులు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరిగి వివరించాలని తెలిపారు. ప్రతిపక్షాలు ఆరు గ్యారెంటీలని ప్రజలను మోసం చేసేందుకూ తిరుగుతున్నారన్నారు. పేదల కోసం పని చేసే సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం సమిష్టంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఏఎంసీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, రమేశ్‌నాయక్, నరహరి, నాగిరిరెడ్డి, అల్తాఫ్, యాదగిరి, ముస్తాఫా, యాదగిరి పాల్గొన్నారు.

## ఆధారాల్లేని నగదు సీజ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 25: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున రూ.50వేలకు మించి ఎవరూ నగదు పట్టుకెళ్లవద్దని, ఎవరైనా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లాల్సి వస్తే అందుకు సంబంధించిన రశీదులు, ఆధారాలు తమవద్ద ఉంచుకోవాలని టుటౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలో వాహనాల తనిఖీలో ఓ వ్యాపారి తన కారులో ఎలాంటి రశీదులు లేకుండా రూ.8 లక్షలు తరలిస్తుండడంతో ఆ నగదును సీజ్ చేశామని తెలిపారు. సరైన ఆధారాలు, రశీదులు చూయించి కమిటీ ద్వారా నగదు పొందాల్సి ఉంటుందన్నారు.

### జడ్చర్లలో రూ.3లక్షల నగదు పట్టివేత

జడ్చర్లటౌన్, అక్టోబర్25: జడ్చర్ల పోలీసుస్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన పోలీసు తనిఖీల్లో రూ.3లక్షలు నగదును పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని గంజ్ ఏరియాలో పోలీసులు వాహన తనీఖీలు చేపట్టగా మండలంలోని పోచమ్మగడ్డ తండాకు చెందిన ముడావత్ కిరణ్ రూ.లక్ష నగదుతో బైక్‌పై వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. అలాగే కావేరమ్మపేటకు చెందిన కలీల్ రూ.2లక్షలు నగదుతో బైక్‌పై వెళ్తుండగా నేతాజీ చౌరస్తా వద్ద పోలీసులు పట్టుకున్నారు. వేర్వేరుగా చోట్ల పట్టుబడిన రూ.3లక్షల నగదును స్వాధీనం చేసుకొని కలెక్టరేట్ సెల్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

### నవాబ్‌పేటలో రూ.4.9లక్షలు పట్టివేత

నవాబ్‌పేట, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తూ నవాబ్‌పేట పోలీసులు రూ.4లక్షల 90వేలు పట్టుకున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. మండలంలోని కొల్లూరుకు చెందిన లంబ గోపాల్ నవాబ్‌పేటలోని సాయికృష్ణ వైన్‌షాప్ నుంచి రూ.4లక్షల 90వేలు తీసుకెళ్తుండగా.. బస్టాండ్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తుండగా గోపాల్ నుంచి నగదును స్వాధీనం చేసుకొని.. పంచనామా అనంతరం జడ్చర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేసినట్లు వివరించారు.



స్వాధీనం చేసుకున్న నగుదును చూపుతున్న ఎస్సై పురుషోత్తం

## ఉదండాపూర్ టన్నెల్ సందర్శన

నవాబ్‌పేట, అక్టోబర్ 25: మండలంలోని రుక్కంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఉదండాపూర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా టన్నెల్‌లోని సొరంగంలో సుమారుగా 7కిలో మీటర్లు ప్రయాణించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఉదండాపూర్ టన్నెల్ పనులు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, సుదర్శన్, పాండు, చెన్నయ్య, రాములు, నర్సింహులు, మహేందర్, శ్రీను, విష్ణు, యాదయ్య, లింగం, నందకుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపుదారుల బైండోవర్

జడ్చర్లటౌన్, అక్టోబర్25: జడ్చర్ల పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుపుతున్న 80మంది బెల్ట్‌షాపుల దుకాణాదారులను బుధవారం జడ్చర్ల పోలీసులు అదుపులోకి తీసుకొని తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెల్టు దుకాణాలు నిర్వహించరాదని, దుకాణాల్లో మద్యం విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## అ'పూర్వ' సమ్మేళనం


వేదికపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవాబ్‌పేట, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-97 బ్యాచ్ పూర్వవిద్యార్థుల బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 26ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొని వారి పాఠశాల మధుర జ్ఞాపకాలతో పాటు, ప్రస్తుతం జీవన విధానం వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రఘుకుమార్, శ్రీను, జనార్దన్, నర్సింహులు, తిరుపతయ్య, కృష్ణ, శివకుమార్, ప్రమీల, భాగ్య పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

బాలానగర్, అక్టోబర్ 25: మండలంలోని హేమాజీపూర్‌లో గురువారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. హేమాజీపూర్, లింగారం, గాంధీ పాలెం, కేతిరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అనాథ పిల్లలకు అండగా..

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 25: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మణికొండకు చెందిన కుమ్మరి శిరీష, వెన్నెల తల్లిదండ్రులు మృత్తి చెందగా.. బాధిత కుటుంబానికి కుమ్మరి సంఘం నాయకులు అండగా నిలిచారు. ఈనెల 15వ తేదీన తండ్రి కుమ్మరి నర్సింహులు అనారోగ్యంతో మృతిచెందగా.. భార్య క్యాన్సర్‌బారిన పడి మూడునెలల కిందట చనిపోయింది. విషయం తెలుసుకున్న సంఘం నాయకులు బుధవారం మణికొండలోని వారి నివాసానికి వెళ్లి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని పిల్లల పేరున పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు. అనాథలుగా మారిన పిల్లలను దాతలు ముందుకొచ్చి అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య, ఎల్లప్ప, రవి, శేఖర్, నాగప్ప, రాఘవేందర్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేస్తున్న కుమ్మరి సంఘం నాయకులు